కళాగురువు


బంగారు నంది అవార్డు అందుకుంటున్న సత్యానారాయణ(ఫైల్)

- విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పడంతో పాటు నటనలో శిక్షణ
- విద్యార్థుల ఆసక్తిని బట్టి కళాకారులుగా తీర్చిదిద్దుతున్న వైనం
- ఆదర్శనీయంగా గుడివాడ పురపాలక పాఠశాలలో ఉపాధ్యాయుడు


నాటిక ప్రదర్శిస్తున్న చిన్నారులు

గుడివాడ టౌన్: ఆయన ఓ ఉపాధ్యాయుడు. పాఠశాలలో విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పడమే కాకుండా.. తనలోని కళాకారుడిని ఊరకన ఉంచకుండా భావి కళాకారులను కూడా తయరు చేస్తున్నారు. రెండు చోట్ల బోధన చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. పెద్దిబోయిన వెంకట సత్యనారాయణ 1991లో గుడివాడ పురపాలక సంఘ పాఠశాలలో సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయునిగా ఉపాధ్యాయ జీవితాన్ని ప్రారంభించారు. ఉపాధ్యాయునిగా కొనసాగుతూనే విద్యార్థులకు నటనలో శిక్షణ ఇచ్చి.. స్టేజీ నాటకాలు చేయించాలని సంకల్పించారు. అందుకోసం పట్టణంలోని కళాభిమానులు, పురపాలక సంఘ కార్యాలయంలో పనిచేస్తున్న కొందరు సహ ఉద్యోగులతో కలిసి తొలుత స్పందన ఆర్ట్స్ కల్చరల్ అసోసియేషన్‌ను పట్టణంలో ఏర్పాటు చేశారు. తద్వారా అనేక హాస్య నాటికలు ప్రదర్శింపచేస్తూ విద్యార్థులను కళాకారులుగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఉపాధ్యాయ వృత్తిలో నిబద్ధతతో పనిచేస్తున్న ఆయన 2000లో స్కూల్ అసిస్టెంట్‌గా ఉద్యోగోన్నతి పొందారు. ఈ నేపథ్యంలో స్థానిక ఆంధ్ర నలందా హైస్కూల్‌లో కొందరు విద్యార్థులకు నాటికలపై ఆసక్తి కల్పించి ధర్మోరక్షితి రక్షితః నాటికను రచించి చిన్నారులచే ప్రదర్శింపజేశారు. వాటితో పాటు సైన్స్ నాటికలు జిల్లా స్థాయిలో ప్రదర్శనలు చేయించారు. అక్షరాస్యతా ఉద్యమంలో చురుకుగా పాల్గొని వీధి నాటకాల ద్వారా ప్రజలను చైతన్యపర్చే నేపథ్యంలో వారితో పాటు వారి సహ ఉద్యోగులను కూడా నాటిక ప్రదర్శనలో చొప్పించి ప్రశంసలు పొందారు. ఈ క్రమంలో శ్రీరామరక్ష బాలల నాటిక ప్రదర్శనలో రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొని ధర్మోరక్షితి రక్షితః నాటికకు బంగారు నంది అవార్డు సాధించారు. ప్రస్తుతం కృష్ణా కల్చరల్ ఆర్ట్స్ అసోసియేషన్ ఏర్పాటు చేసి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల స్థాయిలో నాటిక ప్రదర్శనలు ఏర్పాటు చేసి విజయవంతంగా నిర్వహిస్తున్నారు.

క్లుప్తంగా

7 నుంచి మండల స్థాయి స్కూల్ గేమ్స్

మొవ్వ: మండల స్థాయి స్కూల్ గేమ్స్ ఈ నెల 7వ తేదీ నుంచి ప్రారంభమవుతాయని మండల విద్యాశాఖ అధికారి ఎస్. శివ శంకర రావు సోమవారం తెలిపారు. మండల కేంద్రం మొవ్వ గ్రామంలోని మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంఎస్‌డీవో అప్పికట్ల రామారావు పర్యవేక్షణలో ఈ గేమ్స్ సాగుతాయని వివరించారు. మండల పరిధిలోని జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థులతో పాటు ప్రైవేటు, ఎయిడెడ్ పాఠశాల విద్యార్థులు సైతం పాల్గొనవచ్చునని వెల్లడించారు. అండర్-14, అండర్-17 విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, టెన్నికాయిట్, వాలీబాల్, త్రోబాల్, బాల్ బ్యాడ్మింటన్, షటిల్, యోగా, అథ్లెటిక్స్ జరుగుతాయన్నారు. ఆయా పాఠశాలల నుంచి పాల్గొనే విద్యార్థుల వివరాలు 9398268313 నంబర్‌కు ఫోన్ చేసి తెలిపాలని పిలుపునిచ్చారు.

విద్యార్థులు జీవన నైపుణ్యాలను పెంపొందించుకోవాలి



గుడివాడరూరల్: ప్రతి విద్యార్థి సాంకేతిక విద్య, జీవన నైపుణ్యాలపై అవగాహన పెంచుకోవాలని వీకేఆర్ వీఎన్‌బీ ఇంజినీరింగ్ కళాశాల సెక్రటరీ వేములపల్లి కోదండరామయ్య అన్నారు. కళాశాలలో బీటెక్ మొదటి సంవత్సర విద్యార్థులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని సోమవారం జ్యోతి ప్రజ్వలన చేసిన ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న వియాక్సిస్ లెర్నింగ్ హైదరాబాద్ కోఫౌండర్, సీహెచ్ దిలీప్, డైరెక్టర్ వి.శ్రీనివాస్‌బాబు మాట్లాడుతూ విద్యార్థులు సృజనాత్మకతను పెంపొందించుకోవడానికి వృత్తి నైపుణ్యాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ హెచ్‌వీ ప్రసాదరావు, ప్లేస్‌మెంట్ ఆఫీసర్ ఎస్. నవీన్, కంప్యూటర్ విభాగాధిపతి గంజి వెంకటరత్నం, అధ్యాపకులు పాల్గొన్నారు.

అతి తక్కువ ప్రీమియంతో బీమా రక్షణ



మండవల్లి: పీఎంజేజేబీవై, పీఎంఎస్‌బీవైల ద్వారా ప్రజలకు అతి తక్కువ ప్రీమియంతో బీమా రక్షణ లభిస్తుందని స్థానిక ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావు అన్నారు. స్థానిక గ్రామ సచివాలయంలో సోమవారం సర్పంచ్ మెండా ఝాన్సీ చేతుల మీదుగా ప్రధానమంత్రి జీవన్‌జ్యోతి బీమా యోజన రూ.2 లక్షల నమూనా చెక్‌ను లబ్దిదారులు పి.ఉమారాణికి అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో బ్యాంక్ మేనేజర్ వివిధ పథకాలపై అవగాహన కల్పించారు. ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ ఎల్ఎస్ భాస్కరరావు, వెలుగు ఏపీఎం రాజశ్రీ, వైఎస్సార్ సీపీ నాయకులు మెండా సురేష్, వలంటీర్ ఆదిలక్ష్మి, వెలుగు మిత్ర ఝాన్సీలక్ష్మి, మండల సమైక్య కోశాధికారి విజయదుర్గ పాల్గొన్నారు.

ప్రతి ఇంటికీ తాగునీరు అందించడమే లక్ష్యం



మండవల్లి: ప్రతి ఇంటికీ తాగునీరు అందించడమే లక్ష్యమని సర్పంచ్ ముత్యాల రాజసులోచన, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు గుమ్మడి వెంకటేశ్వరరావు, ముంగర మల్లికార్జునరావు అన్నారు. మండలంలోని మూడుతాళ్లపాడు గ్రామంలో రూ.49 లక్షలు జల్‌జీవన్ మిషన్ నిధులతో నిర్మిస్తున్న మంచినీటి పథకానికి సోమవారం వారు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంటింటికీ కుళాయిల ద్వారా తాగునీరు అందిస్తామన్నారు. గ్రామీణ నీటిపారుదల శాఖ అధికారి కృష్ణారావు, కార్యదర్శి జక్రయ్య పాల్గొన్నారు.

ఈ-క్రాప్ నమోదు చేసుకోండి

- పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్
- ఐనపూరులో గడప గడపకు మన ప్రభుత్వం


ఐనపూరులో బ్రోచర్ అందజేసి, సమస్యలు తెలుసుకొంటున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

పమిడిముక్కల: రైతులంతా తప్పనిసరిగా ఈ-క్రాప్ నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ తెలిపారు. పంట నష్టపరిహారం అందించేందుకు, ధాన్యం అమ్ముకొనేందుకు ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ఈ-క్రాప్ నమోదు చేసుకొని ఉండాలన్నారు. వ్యవసాయశాఖ సిబ్బంది, రైతులు సమన్వయంతో పనిచేసి సాగుచేస్తున్న పంటలన్నీ నమోదు చేయాలన్నారు. మండలంలోని ఐనపూరు గ్రామంలో శుక్రవారం గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. గ్రామస్తులు, పార్టీ శ్రేణులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఎస్సీ కాలనీలో కమ్యూనిటీ హాల్‌కు టెంట్‌హౌస్, వంట సామగ్రిని గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ దేవరపల్లి అగ్గిరామయ్య, సరళ దంపతులు వితరణ చేశారు. ఎమ్మెల్యే అనిల్‌కుమార్ సామగ్రిని కమ్యూనిటీ హాల్‌కు అందజేసి, అగ్గిరామయ్య దంపతులను అభినందించారు. అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే అనిల్‌కుమార్ ఇంటింటికీ వెళ్లి బ్రోచర్లు అందజేశారు. గత నాలుగేళ్లుగా ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. స్థానికులను సమస్యలు అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అంతర్గత రోడ్ల అభివృద్ధికి నిధులు మంజూరు చేస్తానన్నారు. ఐనపూరు అభివృద్ధికి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా సీఎం జగన్ పరిపాలన సాగిస్తున్నారని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విఠల్‌పాల్, తహసీల్దార్ రాజ్యలక్ష్మి, సర్పంచ్ కొండా జయలక్ష్మి, ఎంపీటీసీ వీర్ల ఆదిశేషు, మండల పార్టీ అధ్యక్షుడు యలమంచిలి గణేష్, పీఏసీఎస్ అధ్యక్షుడు తమ్మా అప్పిరెడ్డి, రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ కంభపు రాంబాబు, నియోజకవర్గ బూత్ కన్వీనర్ మారపాక మహేష్, గ్రామ పార్టీ కన్వీనర్ కొండా బసివిరెడ్డి, పార్టీ నాయకులు యేనుగ మస్తాన్‌రావు, తమ్మా రాజగోపాలరెడ్డి, తమ్మా శేషిరెడ్డి, సచివాలయ కన్వీనర్‌లు పాల్గొన్నారు.

స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు చర్యలు

నూతన పైప్‌లైన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎంపీపీ పుష్ప రాణి


శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ గద్దే పుష్పరాణి

గుడివాడరూరల్: ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పని చేస్తున్నాయని ఎంపీపీ గద్దే పుష్ప రాణి అన్నారు. మండలంలోని వలివర్తిపాడు గ్రామంలో జల్‌జీవన్ మిషన్ నిధులు రూ.57.47లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన పైప్‌లైన్ నిర్మాణానికి జెడ్పీటీసీ సభ్యుడు గోళ్ల రామకృష్ణతో కలసి సోమవారం ఎంపీపీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండలంలో శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) చిత్తశుద్ధితో పని చేస్తున్నారన్నారు. కోట్లాది రూపాయల నిధులు తీసుకువచ్చి ప్రతి గ్రామంలో నూతన పైప్‌లైన్ నిర్మాణం, ఓవర్ హెడ్ ట్యాంక్‌ల నిర్మాణాలతో పాటు ఇంటింటి కుళాయిలు ఏర్పాటు చేశామన్నారు. వచ్చే ఎన్నికల్లో మరోమారు కొడాలి నానిని ఎమ్మెల్యేగా గెలిపించుకోవాలన్నారు. జెడ్పీటీసీ గోళ్ల రామకృష్ణ, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్ ప్రసంగించారు. కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటరమణ, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ మేకల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ శాయిన నాగబాబు, ఉప సర్పంచ్ కండవల్లి రవికుమార్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రూపేష్ పాల్గొన్నారు.

కొల్లేరు సమస్యల పరిష్కారానికి కృషి

ఎమ్మెల్సీ జయమంగళ


కొవ్వాడలంక గ్రామ పెద్దలతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జయమంగళ

కై కలూరు: కొల్లేరు సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. ఆటపాక ఎమ్మెల్సీ కార్యాలయం వద్ద మండవల్లి మండలం కొవ్వాడలంక గ్రామ పెద్దలు పలు సమస్యలపై సోమవారం చర్చించారు. ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఆక్వా ఉత్పత్తులలో కొల్లేరు ప్రాంతం దేశ స్థాయిలో పేరు గడించిందన్నారు. ఆక్వారంగ అభివృద్ధికి ప్రభుత్వం అన్ని విదాల సాయమందిస్తోందన్నారు. కొల్లేరు ఆపరేషన్ సమయంలో నియోజకవర్గంలోని కై కలూరు, మండవల్లి మండలాల్లో 120 జీవోలో పేర్కొనని 7,500 ఎకరాల చెరువులను అదనంగా ధ్వంసం చేశారన్నారు. ఈ విషయాన్ని పూర్తి ఆధారాలతో ప్రభుత్వానికి వివరించానన్నారు. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి పాలనలో ఈ భూములకు పట్టాలు పంపిణీ చేయడానికి సిద్ధం చేసి కొన్ని రాజకీయ కారణాల వల్ల పంపిణీ నిలించిందన్నారు. భూముల పంపిణీ విషయంలో కృషి చేస్తున్నామని తెలిపారు. కొల్లేరు గ్రామాల్లో అందరూ ఐక్యతగా ఉంటూ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను సద్వినియోగం చేసుకోండి

బంటుమిల్లి సీడీపీవో వి.సముద్రవేణి

పెడన: గర్భిణులకు, బాలింతలకు, చిన్నారులకు బలవర్ధకమైన పోషకాహారాన్ని అందించేది అంగన్‌వాడీ కేంద్రాలని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని బంటుమిల్లి సీడీపీవో వి.సముద్రవేణి అన్నారు. సోమవారం మండల పరిధిలోని కాకర్లమూడి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ్ మహా మాసోత్సవం కార్యక్రమంలో సీడీపీవో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎత్తుకు తగ్గ బరువు లేని పిల్లల విషయంలోనే కాకుండా రక్తహీనత ఉన్న గర్భిణులు, బాలింతల విషయంలో కూడా తగు జాగ్రత్తలు తీసుకుని వారికి ఎత్తుకు తగ్గ బరువు ఉండేలా పోషకాహారాన్ని అందించడం జరుగుతోందన్నారు. రక్తహీనతను నిలువరించడానికి గర్భిణులకు, బాలింతలకు కూడా బలవర్ధకమైన ఆహారం అందిస్తున్నట్లు తెలిపారు. వీటిని సద్వినియోగం చేసుకుని ఆరోగ్యవంతులుగా ఉండాలని ఆమె ఆకాంక్షించారు. సర్పంచి పరసా లక్ష్మి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సీహెచ్ ప్రసూన్న, ఎంఎల్‌హెచ్‌పీ ఎన్ సత్యజ్యోతి, ఏఎన్ఎం అరుణ, ఆశా వర్కరు కె.పీటీ, అంగన్‌వాడీ కార్యకర్తలు వైవీఎస్ లక్ష్మి, విజయలక్ష్మి, చిన్నారులు, గర్భిణులు, బాలింతలు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో మేలైన ఫలితాలు

మండవల్లి: మండలంలోని అల్లినగరం గ్రామంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డిజిటల్ సీఆర్పీ గౌతమ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి రైతు తమ వ్యవసాయంలో నిర్ణయం తీసుకునేందుకు పొలంబడి కార్యక్రమం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో, ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి నాగవిజయ, ఐసీఆర్పీలు నాగవాణి, నళినీ, రామారావు, రమేష్, రామాంజనేయులు, నజీర్‌ఖాన్ రైతులు పరసా వీరనాగేంద్రం, పామర్తి భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ నేత దోకాల మృతి


కనకరత్నారావు (ఫైల్)

గుడ్లవల్లేరు: వైఎస్సార్ సీపీ జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు, దళిత నాయకుడు దోకాల కనకరత్నారావు(45) విజయవాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. ఆయన గత కొంతకాలం అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆయన భౌతిక ఖాయాన్ని గుడ్లవల్లేరు ఇందిరాకాలనీలో తన స్వగృహానికి తీసుకొచ్చారు. వైఎస్సార్ సీపీ ఆరంభం నుంచి పార్టీ కోసం కృషి చేసిన కనకరత్నారావు మృతి పార్టీకి తీరని లోటు అని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని అన్నారు. పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర మాజీ కన్వీనర్, సుప్రీం కోర్టు సీనియర్ న్యాయవాది చిత్తర్వు నాగేశ్వరరావు ఆ కుటుంబానికి సానుభూతి తెలిపారు.

కేంద్ర విధానాలపై సీపీఎం ధర్నా



తహసీల్దార్ కుసుమకుమారికి వినతిపత్రం అందిస్తున్న ప్రకాశరావు, తదితరులు

తోట్లవల్లూరు: కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలను విడనాడాలని సీపీఎం మండల కార్యదర్శి శీలం ప్రకాశరావు డిమాండ్ చేశారు. కేంద్ర విధానాలపై సమరభేరిలో భాగంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సీపీఎం కార్యకర్తలు సోమవారం ధర్నా నిర్వహించారు. పెరుగుతున్న నిత్యావసర ధరలు తగ్గించటంతో పాటు నిరుద్యోగ సమస్యను రూపుమాపాలని ప్రకాశరావు కోరారు. అలాగే విద్యుత్ చార్జీలను తగ్గించాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్దార్ కుసుమకుమారికి వినతిపత్రం అందజేశారు. బీసీ జనగణన రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు లుక్కా వెంకట శ్రీనివాసరావు, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

పెరిగిన ధరలను నియంత్రించాలి..


పామర్రు: పెరిగిన నిత్యావసర వస్తువుల ధరలను వెంటనే నియంత్రించాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ మండల కన్వీనర్ ఒడుగు గంగాధర ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టామన్నారు. మోదీ గద్దె నెక్కిన నాటి నుంచి నిత్యావసర ధరలు రోజు రోజుకు పెరిగిపోతున్నాయన్నారు.అనంతరం డెప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశామని చెప్పారు. సీపీఎం జిల్లా నాయకులు మాదాల వెంకటేశ్వరరావు,స్థానిక నాయకులు పాల్గొన్నారు.

కృష్ణాపురం ఉపసర్పంచ్‌గా యార్లగడ్డ శివ


ఉపసర్పంచ్ శివను సత్కరిస్తున్న సర్పంచ్ వీరంకి బలుసలమ్మ

పమిడిముక్కల: కృష్ణాపురం పంచాయతీ ఉపసర్పంచ్‌గా 11వ వార్డు మెంబర్ యార్లగడ్డ శివను ఎన్నుకొన్నారు. సోమవారం జరిగిన పంచాయతీ అత్యవసర సమావేశంలో వార్డు సభ్యులంతా కలిసి ఉపసర్పంచ్‌గా యార్లగడ్డ శివను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు. ఎన్నికల అధికారిగా కె. వెంకటేశ్వరరావు వ్యవహరించారు. ఈ సందర్భంగా పంచాయతీ పాలకవర్గం శివను సత్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ వీరంకి బలుసలమ్మ, కార్యదర్శి విద్యాధర్, గ్రామ సచివాలయ కన్వీనర్ బంద్రపల్లి శ్యాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడు హరిబాబు మృతి



ముదినేపల్లి రూరల్: ముదినేపల్లి పశ్చిమ పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న విష్ణుబొట్ల హరిబాబు(52) సోమవారం మృతి చెందారు. కొంతకాలంగా లివర్‌కు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్న ఆయన విజయవాడలోని ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో హరిబాబు సోమవారం మధ్యాహ్నం మృతి చెందినట్లు ఇతర ఉపాధ్యాయులు తెలిపారు. హరిబాబు మృతికి ఎంఈఓ కె. నరేష్‌కుమార్, ఏపీటీఎఫ్ నేత బేతాల రాజేంద్రప్రసాద్, పలు సంఘాల నేతలు, ఉపాధ్యాయులు సంతాపం తెలిపారు.

నేడు ఉపాధ్యాయులకు సన్మానం


శ్యాంప్రసాద్‌ను అభినందిస్తున్న హెచ్ఎం దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు

కైకలూరు: గురుపూజోత్సవం సందర్భంగా మండలంలో ఆరుగురు ఉత్తమ ఉపాధ్యాయులను కైకలూరు మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటలకు సత్కరించనున్నట్లు ఎంఈవో డి.రామారావు సోమవారం చెప్పారు. గుంపుల ఏసురత్నం (ఆచవరం), పటాకుల వెంకటేశ్వరరావు (వెలంపేట), తెనాలి విజయ్‌కుమార్(భుజబలపట్నం), ఘంటసాల గిరిజ (గోనెపాడు), తేరా బోయాజు (వింజరం), కాశీబొట్ల శ్యాంప్రసాద్ (వదర్లపాడు) ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికయ్యారన్నారు. ఉపాధ్యాయుల సత్కార కార్యక్రమానికి ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ, ఇతర ప్రజాప్రతినిధులు హాజరవుతారన్నారు.

ఉత్తమ ఉపాధ్యాయురాలిగా సాయిలక్ష్మి


సాయిలక్ష్మి

ముదినేపల్లి రూరల్: ఏలూరు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా మండలంలోని వాడవల్లి యూపీ స్కూల్‌కి చెందిన ప్రధానోపాధ్యాయురాలు ముందూరు సాయిలక్ష్మి ఎంపికయ్యారు. ఏలూరులో మంగళవారం జరిగే గురుపూజోత్సవం కార్యక్రమంలో ఆమె అవార్డును అందుకుంటారు. ఆమె సాయిచంద్ పేరుతో సాహిత్య రంగంలో వివిధ రచనలతో తన ప్రతిభను చాటుకుంటున్నారు. పాఠశాలలో ప్రతి విద్యార్థి ప్రతిభను చూపే విధంగా పలురకాల చర్యలు తీసుకున్నారు.

నేడు ఉపాధ్యాయ దినోత్సవం

పామర్రు: మానవత సేవాసంస్థ ఆధ్వర్యంలో మంగళవారం ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఎనిమిది మంది ఉపాధ్యాయులకు సన్మానం నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు ఐవీఎస్ మనోహర్ సోమవారం తెలిపారు. స్థానిక శివరామ సినిమా థియేటర్ కాంప్లెక్సు ఆవరణలో నిర్వహించే ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో వై. రామకృష్ణ, పామర్రు సీఐ ఎస్. వెంకటనారాయణ, మొవ్వ మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ చీకటిమర్ల శివరావులు పాల్గొంటారని అన్నారు. సభ్యులు అందరూ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా శ్యాంప్రసాద్

మండవల్లి: కానుకొల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న గొర్రెల శ్యాంప్రసాద్ జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికయ్యారు. శ్యాంప్రసాద్ విద్యారంగంలో చేస్తున్న కృషి అభినందనీయమని తోటి ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు. తనకు అవార్డు రావడంపై శ్యాంప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు.

భవిష్యత్‌లో అంతా డిజిటల్ చదువులే


శిక్షణ ఇస్తున్న నోడల్ పర్సన్స్ శివాజీ, దావూద్

పామర్రు: రానున్న భవిష్యత్‌లో అంతా డిజిటల్ విధానం ద్వారా విద్యాబోధన ఉంటుందని దీనికి సన్నద్ధం కావాలని జిల్లా నోడల్ పర్సన్స్ పడవల శివాజీ, మహ్మద్ దావూద్‌లు అన్నారు. స్థానిక ఎంఈవో కార్యాలయం వద్ద మండలంలోని పాఠశాల హెచ్ఎంలకు బైజూస్ ట్యాబ్స్ వినియోగంపై శిక్షణ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు ఈ ట్యాబ్స్‌ను ఏవిధంగా వినియోగించాలనే అంశాలను తెలిపామన్నారు. రానున్న కాలంలో విద్య అంతా డిజిటల్ బోధనపైనే ఆధార పడుతుందని దీని కోసం ఇప్పటి నుంచి డిజిటల్ బోధనపై ఉపాధ్యాయులు, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని అన్నారు. బైజూస్ ట్యాబ్‌లను ఏవిధంగా సద్వినియోగం చేసుకోవాలో తెలియజెప్పామన్నారు. కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, నోడల్ టీచర్స్, డిజిటల్ అసిస్టెంట్స్, ఎడ్యుకేషన్ అండ్ వెల్ఫేర్ అసిస్టెంట్స్, సీఆర్ఎంటీలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ట


అమ్మవారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

ముదినేపల్లి రూరల్: మండలంలోని అల్లూరులో నూతనంగా నిర్మించిన గంగాభవానీ అమ్మవారి ఆలయంలో నూతన విగ్రహ ప్రతిష్టా మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ప్రముఖ యాజ్ఞికుడు ఆసూరీ రంగనాథాచార్యుల ఆధ్వర్యంలో దేవతా విగ్రహాలకు పలు పూజలు చేసి భక్తుల జైజై ధ్వానాల మధ్య విగ్రహప్రతిష్ట చేశారు. ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ శీలం రామకృష్ణ, సోమేశ్వరస్వామి ఆలయ చైర్మన్ గులివల్లి సుధారాణి, అగ్నికుల క్షత్రియ సొసైటీ అధ్యక్షుడు నీలిపల్లి రాము, గుణశెట్టి కృష్ణారావు, పెరుమాళ్ల రత్నకామేశ్వరరావు, భట్రాజు రవి, నీలిపల్లి వెంకట అప్పారావు తదితరులు పాల్గొన్నారు.